మెదక్‌లో బీఆర్ఎస్ విజయం తథ్యం

రామాయంపేట, ఏప్రిల్ 30 : ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం తథ్యమని మెదక్ నియోజక వర్గ ఇంచార్జి కంఠారెడ్డి తిరుపతి రెడ్డి పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి అన్నారు. మంగళవారం రామాయంపేట మండలం దంతెపల్లి ఎల్లమ్మ దేవాలయ బోనాలు సందర్భంగా విచ్చేసిన కంఠా రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం అక్కన్నపేట, ధూన్సిలింగాపూర్ గ్రామాలలోని బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్, పట్టణాధ్యక్షుడు గజవాడ నాగరాజు, అక్కన్నపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఉమామహేశ్వర్, రాజు యాదవ్, నాగేశ్వర్‌రెడ్డి, రాంకీ, చింటు, సిద్ధు, తదితరులు ఉన్నారు.

మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

రామాయంపేట మండలం అక్కన్నపేటలో బీఆర్ఎస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి

మహిళలతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 30 : మాయమటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఎంపీ ఎన్నికల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పిలుపు నిచ్చారు. చందాపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామి రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. జడ్పీటీసీ మాధవి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాజు పాల్గొన్నారు.

‘పది’లో బాలికలదే హవా

- మెదక్ జిల్లాకు ‘18’వ స్థానం
- 10,283 మందికి 9,553 మంది ఉత్తీర్ణత
- జిల్లా వ్యాప్తంగా 92.90 శాతం ఉత్తీర్ణత నమోదు
- బాలికల ఉత్తీర్ణత శాతం 94.82, బాలుర ఉత్తీర్ణత శాతం 90.92

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 30 : పదో తరగతి ఫలితాల్లో బాలికలు హవా చాటారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో మెదక్ జిల్లా 92.90 శాతం ఉత్తీర్ణతో రాష్ట్రంలో 18వ స్థానంలో నిలిచింది. గతేడాది 13వ స్థానంలో నిలిచిన జిల్లా ఈసారి మరో ఐదు స్థానాలు దిగజారి 18వ స్థానంలో నిలువడం గమనర్హం. ఈ ఏడాది మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పరీక్షలు జరిగాయి. జిల్లాలో వ్యాప్తంగా 68 పరీక్ష కేంద్రాల్లో 10,283 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 9,553 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇందులో బాలురు 5,068 మందికి 4,608 మంది ఉత్తీర్ణులు కాగా, (90.92 శాతం), బాలికలు 5,215 మందికి 4,945 (94.82 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్ తెలిపారు. జిల్లాలోని రెండు తెలంగాణ గురుకుల పాఠశాలలు, 2 మైనార్టీ వెల్ఫేర్ పాఠశాలలు వందకు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

84 మంబికే 10 జీపీఏ..

జిల్లాలో 9,553 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైతే వీరిలో కేవలం 84 మంది విద్యార్థులు మాత్రమే పది జీపీఏ సాధించారు. ఇందులో ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 67 మంది విద్యార్థులు, బీసీ వెల్ఫేర్ పాఠశాలకు చెందిన ఆరుగురు, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలకు చెందిన నలుగురు, మోడల్ పాఠశాలకు చెందిన ముగ్గురు, జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ముగ్గురు, ట్రైబల్ వేల్ఫేర్ పాఠశాలకు చెందిన ఒకరు ఉన్నారు. జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాలకు చెందిన 14 మంది విద్యార్థులు పదికి పది జీపీఏ సాధించడంపై పాఠశాల అధ్యక్షుడు శ్రీనివాస్ చౌదరి, ప్రిన్సిపాల్ సంధ్యారాణి విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

పదిలోనూ బాలికలదే హవా..

ఈనెల 24న వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లాలో బాలికలే హవా కొనసాగగా, పది ఫలితాల్లోనూ వారిదే హవా కొనసాగింది.

రీకౌంటింగ్‌కు..

రీకౌంటింగ్ కోరే అభ్యర్థులు సబ్జెక్టుకు రూ.500 చొప్పున ఫీజు 15 రోజుల్లోగా చలాను ద్వారా చెల్లించాలన్నారు. రివేరిఫికేషన్ కోసం ఒక సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించాలని జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్ తెలిపారు.

జూన్ 3 నుంచి ..

పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరుగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్ష ఫీజు మే 16వ తేదీలోగా చెల్లించాలన్నారు.

మెదక్‌లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన సుమెరా ఫాతిమా జీపీఏ సాధించడంతో మిఠాయి తినిపిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేఖ

ఆరేండ్లలో జిల్లాలో పది ఫలితాలు

2016-17 సంవత్సరంలో జిల్లా 91.8 శాతం ఉత్తీర్ణతో రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచింది. 2017-18లో 90.16 శాతం ఉత్తీర్ణతో రాష్ట్రంలో 9వ స్థానంలో నిలిచింది. 2018-19లో 87.49 శాతంతో రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచింది. 2019-20లో మూడు పరీక్షలు మాత్రమే జరిగాయి. అనంతరం కరోనా నేపథ్యంలో పరీక్షలు రద్దు చేసి అందరినీ ఉత్తీర్ణులు చేశారు. 2020-21లో కరోనా నేపథ్యంలో పరీక్ష ఫీజు చెల్లించిన వారందరినీ ఉత్తీర్ణులు చేశారు. 2021-22లో 94.44 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 11వ స్థానంలో నిలువగా.. 2022-23 సంవత్సరంలో 18వ స్థానంలో జిల్లా నిలిచింది.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నిజాంపేట, ఏప్రిల్ 30 : మండలంలోని కల్వకుంటకు చెందిన లింగం (49) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మాజీ ఎంపీటీసీ, బీఆర్ఎస్ నాయకుడు చింతల స్వామి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహం అంత్యక్రియల నిమిత్తం రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు.

శివ్వంపేటలో..

శివ్వంపేట, ఏప్రిల్ 30 : శివ్వంపేట మండలం గంగాయిపల్లి గ్రామంలో దర్గా పునరుద్ధరణకు ముస్లింలు జడ్పీటీసీ పబ్బు మహేశ్‌గుప్తాను సాయం కోరగా, రూ.15 వేల నగదును బీఆర్ఎస్ యువత విభాగం అధ్యక్షుడు పవన్‌గుప్తా ఆధ్వర్యంలో అందజేశారు. బీఆర్ఎస్ కార్యకర్త తలారి సురేశ్ ఆర్థిక పరిస్థితి భాగలేనందున రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సదానందం, శ్రీశైలం, ఎండీ హుస్సేన్, జహంగీర్ తదితరులు ఉన్నారు.

రైతులకు డబ్బులు సకాలంలో అందించాలి

నర్సాపూర్, ఏప్రిల్ 30 : సకాలంలో ట్యాబ్ ఎంట్రీ చేస్తూ రైతులకు డబ్బులు వేగవంతంగా వచ్చేలా చూడాలని అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సరస్వతీ సిబ్బందికి సూచించారు. మంగళవారం నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి, మంతూర్, ఖాజీపేట్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సరస్వతీ పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎం గౌరీశంకర్, సీసీ ప్రవీణ, సీఏలు మహేశ్వరి, జ్యోతి, స్వప్న గ్రామ సంఘాల కమిటీ మెంబర్లు, రైతులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డులో చెత్త దగ్ధం

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 30 : జిల్లా కేంద్రంలోని మున్సిపల్ డంపింగ్‌యార్డులో ప్రమాదవశాత్తు ఎండ వేడిమికి పొడి చెత్త దగ్ధమైన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది ప్రతి రోజు పట్టణంలోని చెత్తాచదారాన్ని డంపింగ్‌యార్డుకు తరలిం చి తడి, పొడి చెత్తను వేర్వేరు చేస్తుంటారు. డంపింగ్‌యార్డులో పొడిచెత్త నిల్వలు ఎక్కువ కావడంతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువ కలిగి ఉండటంతో మధ్యాహ్నం ఎండ వేడిమితో మంటలు అంటుకొని వ్యాపించాయి. డంపింగ్ యార్డులోని పారిశుధ్య సిబ్బంది మంటలు ఆర్పడానికి ప్రయత్నించిన సాధ్యం కాకపోవడంతో వెంటనే మున్సిపల్ కమిషనర్ జానకీరాంసాగర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేశ్‌లకు సమాచారం అందించారు. ట్రాక్టర్ల సహాయంతో ట్యాంకర్లను రప్పించి మంటలను ఆర్పించారు.

బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

మనోహరాబాద్ మండలం వెంకటాపూర్ అగ్రహారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శేఖర్ గౌడ్

మనోహరాబాద్, ఏప్రిల్ 30 : మనోహరాబాద్ మండలం వెంకటాపూర్ అగ్రహారంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం మహేశ్ అధ్యక్షతన బీఆర్ఎస్ మంగళవారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ర్యాకల శేఖర్‌గౌడ్ హాజరై కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరుపున పోటీ చేయనున్న వెంకట్రామిరెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురం రవి ముదిరాజ్, పాట్లోళ్ల వెంకట్‌గౌడ్, పంజా భిక్షపతి, మాజీ సర్పంచ్ నాగభూషణం, మాజీ ఉప సర్పంచ్ వెంకటేశ్ యాదవ్, నాయకులు ఆంజనేయులు, రమేశ్‌గౌడ్, జానగిరి, కరుణాకర్, వెంకటేశ్, శేఖర్, స్వామి, కృష్ణ, అంజి, మల్లేశ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ స్వరూపానరేందర్‌రెడ్డి

వెల్దుర్తి, ఏప్రిల్ 30 : ఎండలు అధికంగా ఉండడం, భూగర్భజలాలు అడుగంటుతుండడంతో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీపీ స్వరూపానరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఉమ్మడి వెల్దుర్తి మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించగా, జడ్పీటీసీ రమేశ్ గౌడ్, ఎంపీడీవో జగదీశ్వరాచారిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామా ల్లో సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగున్నదని, అధికారులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి తాగునీటి సమ స్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా వీడ్కోలు

ఎంపీడీవో జగదీశ్వరాచారి దంపతులను సత్కరిస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

వెల్దుర్తి, ఏప్రిల్ 30 : వెల్దుర్తి ఎంపీడీవోగా విధులు నిర్వర్తించిన జగదీశ్వరాచారి సేవలు మరువలేనివని ఎంపీపీ స్వరూపానరేందర్‌రెడ్డి, జడ్పీటీసీ రమేశ్ గౌడ్ అన్నారు. ఎంపీడీవో జగదీశ్వరాచారి మంగళవారం పదవీవిరమణ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు సన్మాన సభలో జగదీశ్వరాచారి దంపతులను ఎంపీపీ, జడ్పీటీసీలతో పాటు ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, అధికారులు ఘనంగా సత్కరించారు. వైస్ ఎం పీపీ సుధాకర్‌గౌడ్, ఎంపీటీసీలు మోహన్‌రెడ్డి, అడివయ్య, బాబు, నవనీత, నాయకులు భూపాల్‌రెడ్డి, స్టేషన్‌శ్రీను, మహేందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మల్లేశంపాల్గొన్నారు.

‘పది’లో గీతా విద్యార్థుల ప్రతిభ

ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

తూప్రాన్, ఏప్రిల్ 30 : పదోతరగతి ఫలితాల్లో గీతా విద్యార్థులు జయకేతనం ఎగరవేశారు. అత్యుత్తమ ఫలితాలతో మరోసారి సత్తా చాటారు. ఏడుగురు విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను చైర్‌పర్సన్ ఉష, కరస్పాండెంట్ రామాంజనేయులు, డైరెక్టర్లు బొంది రాఘవేందర్ గౌడ్, కొడిప్యాక నారాయణ గుప్తా, ప్రిన్సిపాల్ హెచ్. వెంకటకృష్ణారావు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రేమ్‌రాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

బాల్య వివాహాలపై అప్రమత్తంగా ఉండాలి

పాపన్నపేట, ఏప్రిల్ 30: బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా సఖీకేంద్రం కేస్ వర్కర్ స్వప్న అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు గృహహింస, వరకట్న వేధింపులు, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు టోల్ ఫ్రీ నంబర్ల ద్వారా లేదా నేరుగా ఫిర్యాదు చేయాలన్నారు. పారా మెడికల్ సిబ్బంది లక్ష్మీ తదితరులు ఉన్నారు.

నిరుద్యోగులకు బీజేపీ ప్రభుత్వం చేసిందేమీలేదు..

నర్సాపూర్,ఏప్రిల్ 30 : బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో పదేండ్లు అధికారంలో ఉన్నా తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు, నిరుద్యోగులకు చేసిందేమి లేదని ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు ప్రభులింగం అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని వివిధ డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు ఎన్ఎస్‌యూఐ ప్రవేశపెట్టిన యువన్యాయ్ కరపత్రాలను పంపిణీ చేశారు. వివిధ మండలాలకు చెందిన ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు రవితేజ, ఆంజనేయులు, నవీన్ పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో..

వర్గల్,ఏప్రిల్ 30 : వర్గల్ మండలంలోని నాచగిరిశ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం రాష్ట్ర బీజేపీ నాయకులు పూదరినందన్‌గౌడ్, వర్గల్ మండలాధ్యక్షుడు టేకులపల్లి బాల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వేలూరు వెంకట్‌గౌడ్‌లతో కలిసి మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు స్వామి వారిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం నాచారం స్థానిక కృష్ణసముద్రం చెరువులో పనిచేస్తున్న ఉపాధిహామీ కూలీలతో మాట్లాడారు. ఉపాధిహామీ కూలీలకు భరోసానిచ్చింది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బీజేవైఎం నాయకులు రవీందర్‌గౌడ్, వెంకట్‌గౌడ్, బూస నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేటలో బీజేపీ ప్రచారం..

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 30 : దేశం సురక్షితంగా ఉండాలంటే బీజేపీని గెలిపించాలని బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు రాజు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని కామారంలో రఘునందన్‌రావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.

ఇండ్లల్లో నీటి నిల్వలు ఉంచొద్దు

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 30 : ఇండ్లలో నీటి నిల్వలు చేసుకోవద్దని జిల్లా మలేరియా అధికారి విజయేందర్ సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని మడూర్ గ్రామాన్ని సందర్శించారు. మడూర్ గ్రామంలో కొన్ని రోజులుగా కీళ్ల నొప్పులతో జ్వరాలతో గ్రామస్తులు బాధపడుతున్నారు. దీంతో గ్రామంలో హెల్త్‌క్యాంపు నిర్వహించి రక్త నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా విజయేందర్ గ్రామంలో ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించారు. సేకరించిన రక్త నమూనాలను పరీక్షించి రిపోర్టు ఆధారంగా వైద్యాన్ని అందిస్తామన్నారు. నీటిని కూడా పరీక్షలకు పంపిస్తామన్నారు. జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు మడూర్ గ్రామంలో వారం రోజుల పాటు వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. ఇండ్లలో నీటిని నిల్వ చేసుకోవడం మూలంగా నీరు కలుషితం అవుతుందన్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయిసింధు, ఎంపీడీవో దామోదర్, సీహెచ్‌వో యాదగిరిరావు ల్యాబ్ టెక్నీషియన్ డేవిడ్ బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు రాజు నాయకుడు స్వామి మాజీ సర్పంచ్ నరసమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

మంచినీటి కోసం మహిళల రాస్తారోకో

చిన్నశంకరంపేటలో రాస్తారోకో చేస్తున్న మహిళలు

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 30 : గుక్కెడు మంచినీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డు ఎక్కారు. గత మూడు రోజులుగా తమ కాలనీకి నల్ల నీరు రావడం లేదని ఆరోపిస్తూ మంగళవారం చిన్నశంకరంపేట గాంధీనగర్ కాలనీ మహిళలు ఖాళీ బిందెలతో మెదక్ చేగుంట ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకోను నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. రాస్తారోకోతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. మూడు రోజులుగా తమ కాలనీకి తాగునీరు రావడం లేదని ఆరోపించారు. సంబంధిత అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విషయాన్ని తెలుసుకున్న చిన్నశంకరంపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళనకారులను సముదాయించి రాస్తారోకోను విరమింప చేశారు. అనంతరం ట్యాంకర్ ద్వారా కాలనీకి నీటిని సరఫరా చేశారు.

రేపు మెగా జాబ్ మేళా

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 30 : తెలంగాణ స్కిల్స్ నాలెజ్డీ సెంటర్, కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో మే 2న మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్ మంగళవారం పేర్కొన్నారు. హైదరాబాద్ హెటిరో లాబొరేటరీస్‌లో ఉద్యోగాల నియామకానికి జాబ్ మేళాను నిర్వహిస్తున్నామన్నారు. ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, బీఎస్సీ డిగ్రీలో కెమిస్ట్రీ, బీఫార్మసీ చేసిన అభ్యర్థులు మాత్రమే అర్హులన్నారు. ఆసక్తి,అర్హత గల వారు తమ సర్టిఫికెట్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాఫీలతో కళాశాల ఓల్డ్ కాన్ఫరెన్స్ హాల్‌కు గురువారం ఉదయం 10 గంటలకు జరిగే జాబ్‌మేళాకు హాజరు కావాలన్నారు. వివరాలకు 8309965743 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

10 నుంచి మెదక్ జిల్లా బ్యాడ్మింటన్ క్రీడాకారుల సెలెక్షన్స్

నేరేడ్‌మెట్, ఏప్రిల్ 30 : మే 10,11,12 నుంచి మెదక్ జిల్లా బ్యాడ్మింటన్ క్రీడాకారులకు ఎంపికలు ఉంటాయని మెదక్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ పీసీఎస్. రావు తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ అండర్ 11, 13, 15,17,19 క్యాటగిరీ బాయ్స్ గర్ల్స్ క్రీడాకారులు, మెన్ అండ్ ఉమెన్ సింగిల్స్, డబుల్స్ అండర్ 15, 17,19 మెన్ డబుల్స్ పోటీలు ఉంటాయని తెలిపారు. మాస్టర్స్ 35 వయస్సు నుంచి 80 ఏండ్ల వారికి కూడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీలు మెదక్ జిల్లాకు సంబంధించిన బ్యాడ్మింటన్ క్రీడాకారులకు మాత్రమేనని తెలిపారు. ఇతర జిల్లా క్రీడాకారులు ఈ పోటీల్లో అనర్హులని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఆధార్‌కార్డుతో స్పాట్ రిజిస్ట్రేషన్స్ చేసు కొవచ్చని తెలిపారు. ఈ పోటీలు అమీన్‌పూర్ షటిల్ టైం బ్యాడ్మింటన్ అకాడమీలో నిర్వహిస్తున్నట్లు పీసీఎస్.రావు తెలిపారు. వివరాల కోసం 9849802616 లేదా 9010 6998 66లకు సంప్రదించాలని తెలిపారు.

రైతు స్థితిగతులపై విద్యార్థులకు అవగాహన

మనోహరాబాద్, ఏప్రిల్ 30 : మనోహరాబాద్ మండలం గౌతోజిగూడెంలో రైతు లు, పంటల స్థితిగతులపై సీఏఆర్ ఐటీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంట వేసినప్పటి నుంచి కొనుగోలు కేంద్రాలకు తరలించే వరకు ఎన్ని రకాల పనులు చేయా లో, ఆదాయంపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీఎంఆర్ఐటీ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నిఖిల, సతీశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899

NT-311845-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న ఒప్పందములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రోడ్డు ప్రమాదంలో భర్త మృతి, భార్యకు తీవ్రగాయాలు

వెంకటేశం, శ్రీలత (ఫైల్)

చేగుంట, ఏప్రిల్ 30: రోడ్డు ప్రమాదంలో భర్త మృతి చెందగా, భార్యకు తీవ్రగాయాలైన సంఘటన మెదక్ జిల్లా చేగుంట పోలీసుస్టేషన్ పరిధిలోని రామంతపూర్ జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. చిన్నశంకరంపేట జంగరాయికి చెందిన ఎర్రోళ్ల వెంకటేశం (23), చేగుంట మండలం పోతాన్‌పల్లికి చెందిన శ్రీలత నాలుగు రోజులు కింద వివాహం జరిగింది. జంగరాయి నుంచి పోతాన్‌పల్లికి నిద్ర చేయడానికి పల్సర్ బైకుపై దంపతులు వెళ్తున్నారు. రామాంతపూర్ జాతీ య రహదారి వద్దకు చేరుకోగానే, రామాయంపేట నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న లారీ వెనక నుంచి బైకును ఢీకొట్టింది. వెంకటేశం అక్కడికక్కడే మృతి చెందగా, భార్య శ్రీలతకు తీవ్ర గాయాలయ్యాయి. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. మృతుడి తల్లి సౌందర్య ఫిర్యాదు మేరకు చేగుంట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాల్‌రాజు తెలిపారు.

యువకుడు అదృశ్యం

రాజ్‌కుమార్ (ఫైల్)

రామాయంపే, ఏప్రిల్ 30 : మార్చి 20న ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మంగళవారం రామాయంపేట ఎస్సై. రం జిత్ కథనం ప్రకారం.. రామాయంపేట పురపాలికలోని గొల్పర్తి గ్రామానికి చెందిన కుమ్మరి రాజ్ కుమార్ (26)రామాయంపేట పట్టణంలోనే బైక్ మెకానిక్. ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిపోయాడు. నెలరోజులు దాటినా తిరిగి రాలేదు. బంధువుల వద్ద వెతికినా ఆచూకీ ల భించలేదు. భార్య మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ తెలిపారు.

మాల మహానాడు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా సత్యనారాయణ

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 30 : తెలంగాణ మాల మాహానాడు ఉమ్మడి మెదక్ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా మన్నె సత్యనారాయణ, జనరల్ సెక్రటరీగా బ్యా గరి లక్ష్మయ్య ఎన్నికయ్యారు. ఈ మేరకు తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మహర్షి నరసింహయ్య మంగళవా రం నియామక ఉత్తర్వులను జారీ చేశారు.

నర్సరీలో ఎండుతున్న మొక్కలు

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 30 : బానుడు తాపానికి మొక్కలు ఎండుతున్నాయి. మండల పరిధి కొర్విపల్లిలోని నర్సరీలో నిర్వాహకులు మొక్కలకు నీరు పోయకపోవడంతో దాదాపు 8000వేల మొక్కలు ఎండిపోయాయి. నిర్వాహకుడికి బిల్లులు రాకపోవడంతోనే నీటిని పట్టడం లేదని తెలుపడం విశేషం.

FORMAT C - 1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of the Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **PARUPATI VENKATRAMA REDDY H.No. 27-10 RP/2 RAJAPUSHPA HOUSE TELLAPUR RAMACHANDRAPURAM MANDAL SANGAREDDY DISTRICT TELANGANA-502032**

Name of Political Party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent Candidates should write “Independent” here)

Name of Election : **GENERAL ELECTIONS TO HOUSE OF PEOPLE (LOK SABHA)-2024**

*Name of Constituency : 06-MEDAK PARLIAMENTARY CONSTITUENCY

I, **PARUPATI VENKATRAMA REDDY (Name of Candidate),** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of case (s)	Section (s) of Acts concerned and brief description of offence (s)
01	Not Applicable	Cr No. 112/2024, Dt:08-04-2024 PS-SIDDIPET III-TOWN	Pending Investigation	U/s. 188, 171-B r/w 171-E of IPC. It is alleged that without prior permission of Assistant Returning Officer a meeting was conducted with